రాజ:—మిత్రమా! ఎందులకు మీరిట్లు భయపడుచున్నారు? టెన్నిసు పందెమున మీకపజయము కలుగుననియా?

దామో:—కాదు కాదు. మనస్నేహమిక చెడునను భయము నాకు కల్పించి యుండుటచే నే నిట్లుండవలసియున్నది.

రాజ:—మిత్రమా దామోదర్!

సీ. కాలేజి చేర నన్నాంచిరమ్మనునట్టి
స్నేహంబదెట్టుల చెడగనుండు
మిత్రమా రమ్మంచు మిగులనాహ్లాదించు
స్నేహంబదెట్టుల చెడగనుండు
ఒకచోట భుజియించి యొకచోట బరుండెడి
స్నేహంబదెట్టుల చెడగనుండు
ఒకరునొచ్చిన వెంట నోదార్చి దయజల్లు
స్నేహంబదెట్టుల చెడగనుండు

గీ. వేకదుస్తులధరియించి పార్కటమున
నన్నదమ్ముల రీతి నాహ్లాదమెలగ
కార్యసాఫల్యమును జేయు గాంచునట్టి
స్నేహమే అచెడును సంస్క్రిగమలర.

మిత్రమా! యెన్నడులేని విచిత్రపల్కుల బల్కుచుంటివేమి కారణము!

దా:—కారణమా! ఈయాంగ్లవిద్యపై నాకిష్టము లేదు. అనన్తత మిట్టి సందేశమున నాహృదయమంతయు దహించుచున్నది. ఏదియెట్లయినను ఈటెన్నిస్ మేచ్ జరిగినవెంటనే యూరికి ప్రయాణమునర్చి నా యీ సందేశము మా జననీజనకుల కెరింగింతును.

రాజ:—మిత్రమా! సువిద్యకై సోత్సాహాభిలాష కలిగియుండెను. దానిని విడనాడి నీ వేమి చేయ నిశ్చయించితివి? ఇయ్యది నీ కన్య ప్రేరణవలన సంప్రాప్తించినదని తలంచెదను.

దామో:—మిత్రమా! పొరబడితివి

సీ. సహజపుణ్యాస్యపగల్గిన వాంఛయిదియు
నిస్పృయందలి పేరొంద నెలయువంచు
దలచినాడవు యగరిత్త కలువనుశలు
బ్రిబలుచున్నారు యుర్వీతా బ్రతుకగలచి

ఇతరబోధకు నే నంగీకరింతునా? కిరీకరణానువర్తిగా నా వ్యాఖ్యానమునకు నే నంగీకరింపను. మిత్రమా! ఈవర్తమానము నుకెవ్వరికి నైన దెలియకూడదు సుమా. అదిగో! ప్రసాదరావుగారు వచ్చుచున్నారు.

రాజ:—దామోదర్! ప్రసాదరావు మనకు వైరివర్గమున చేరినవాడు. గావున, నాతనితో మితిమీరి సంభాషింపకుము.

(ప్రవేశము—ప్రసాదరావు)

ప్రసా:—మిత్రులారా! ఏదియో మీరు కర్తవ్యమునకు యోచించుచున్నట్లున్నారే? టెన్నిస్ మేచ్ విషయమేనా?

దామో:— ఆపందెమునుగురించి విచారించుట కది మోసమై యుండుననియా? ఏతలంపున మీ రిట్లు ప్రశ్నించుచున్నారు. రాజరత్నము నా ప్రియస్నేహితుడని మీకు తెలియునుగదా! మీ ప్రశ్నకు నేనెంతయో పశ్చాత్తాపించుచున్నాను.

ప్రసా:—పశ్చాత్తాపమా! అడిగినంతనే మీరిట్లు సందేహించుట వాడియా? రాజరత్నమునకు సరిగా నేనును తమ మిత్రుడ నేగదా?

దా:—ప్రసాదరావూ!

పరమభీకరమైన న్యాఘ్రంబు లోక వేళ
మృతినొందలేదొకో వితతిచేత
భీయనునాదంబు చేయుచుండెడివా స్తి
పొదరిండ్లలో జిక్క పదర లేదె
సర్వజీవులశిక్ష సలిపెడి కాలుండు
పతివ్రతామణులచే బడెడి బాధ

గీ. వారు వీరననేల నీ వసుధయందు
జిక్కుడే భక్తమంత్రంబు జేసినంత
కాన యీ జగమహింపంబు గానగలరె
దాననిధులైన ధైర్యజ్ఞులైనకాని.

మిత్రమా! నీవట్లు ధైర్యపడకుము.

దా:—ఔరా! మానవజన్మ మెట్టిదుఃఖపూరితమై యున్నది. చేతనుండు రెండు వేల రూప్యములు బూడిదలో బోసిన నెయ్యివలె నిష్ప్రయోజనమయ్యెను. రూప్యములు పోవుటేగాక కాలేజీవిద్యార్థుల యెదనే నేత యవమానింపబడితిని? మిత్రమా! నా నిజనివాసస్థల మగు నెల్లూరునకు పోవుచున్నాను.

జ:— దామోదర్! ఇట్టి పిరికివార లెందయిననగలరా? విద్యను చాలించి నెల్లూరునకు ప్రయాణమైనావా? శెలవులయిం దుబోగూడదా?

దా:—గారు. ఇక నిలచుటకు కాను. తప్పక పోవమానను.

జ:—పోయిన మరెప్పుడు వత్తువు?

—నచ్చుటమాట కల్ల.

—ఇల్లున విద్యను చాలింతువా?

సుశీ :—(నాధుని పోవుచుండ). నాథా! ఇంతకోపమా? అట్లు యున దామోదరుడిక దరిద్రుడేనా? విద్య నేర్పించినను సంపూర్ణము గాకపోయెనే అక్కటా! బాలున కెందులకు విద్య నేర్పించుట? ఇట్టి దిప్పాలవలన నేకదా నాకు దుఃఖము కలుగుట (అని దుఃఖించును.)

దామోదరుడు ప్రవేశము.

దామో :—తల్లీ! నీ వేల దుఃఖించుచున్నావు? తండ్రిగారేమైన నిన్ను దూషించెనా?

సుశీ :—కుమారా! ఎప్పుడు వచ్చితివి. నా దుఃఖమునకు నీవే గదా కారణము.

దా :—నీ దుఃఖమునకు నేను కారణమా? తల్లీ! ఎందులకు.

సుశీ :—ఎందుకా? నీకు విద్యయందు యిష్టము లేనందుకు.

దా :—అమ్మా! నీ కాళ్ళకు మ్రొక్కెదనుగాని యీ విద్య వలదు. నేను కష్టములు భరింపజాల. ఇక విద్యాభ్యాసపుట దుర్లభము

సుశీ :—దుర్లభ మైన నీ యదృష్టమును పరిశీలించుకొనుము. నీ తండ్రి యిక నీతో మాట్లాడనని చెప్పినారు.

జయం :—(ప్రవేశించి) ఏమిరా! మరల యెందులకు వచ్చినావు. విద్యపై నీ కిష్టము లేదా?

దా :—తండ్రీ! త్రికరణశుద్ధిగా నా కిష్టము లేదు.

జయం :—అట్లయిన నా యింటనుండి గెంటించెదను. పోదువా తక్షణము బొంబాయికి పొమ్ము లేకున్న నాయింటనుండి వెడలిపొమ్ము

దా :—తండ్రీ! ఏకు ఇంత కోపమెందులకు? బిడ్డ డెంతదుష్టుడైనను జననిజనకు లేక దా సహింపవలయును.

జయం :— ఎంతకాలమని సహింతును. నీ ప్రయాణ మింక కొనసాగింపుము. (అని లోనికి బోవును.)

భార్య లేచియుండుట గాంచి) యెవ్వరా సతీపురుషులు! ఇంత రాత్రి కాలమున వినోదమునకై వారిచటికేతెంచిరా? ఔరా! ఏమి వారి భాగ్యము అందు జరించు కాంతాశిరోమణి యవ్వన మత్యంతశృంగారమైయున్నది. నవలాంతి విభూషణమైన యీ సుకుమారి మానవకన్యయాయని సందేహముగుచున్నది.

సీ. నిండువెన్నెలరేయి నెరసించు నెమ్మోము
డరయ మోహాంశంబు మెరయగాదె
దొండవండునుమించు తోయ్యాలియధరంబు
ముద్దాడ మోహంబు దిద్దుగాదె
అద్దముతోబోల్ప యతివ చెక్కిలికెంతో
మోహవైరాగ్యముల్ తెరవుగాదె
హంసనడకమించు యతివ నాలింగంబు
దేవేంద్రభోగంబు దెచ్చుగాదె

గీ. కలికిలేసారుభాగ్యంబు గాంచునట్టి
మనుజజన్మంబు ధన్యంబు వనితమదియె
సూరుని గజ్జెలగుర్రంబు కరణినోర
నడచి ముందుకుఁజకుచున్నది లతాంగి.

ఇట్టి రాకేందు తేజోన భాసవంతురాలై యున్నదాని రమించిన నిక స్వర్గమేటికి? స్వర్గమున కొలదిసౌఖ్యము లనుభవింతురేగాని యిట్టి సంపూర్ణసౌఖ్య మెన్నడు చేకూరదుగదా! నిదానించి యాలోచింప నాలోచింప నా ననితారత్నము నా లాడ్జి చెంతనుండు మీనాక్షియని తెలియుచున్నది. కాని లలనామణిపొందు నా కెట్లబ్బునో తెలియకున్నది. మన్మథప్రేరోపితుడనై యిట్టిప్రదేశమున చింతింప నిష్ప్రయోజనము. ఆ నతికల్నిమిక గృహమున కరుగు వేళయయ్యెను నేనింకుండరాదు సాఫల్యమునకై నలయుప్రయత్నముల సాగింతును. (వెడలును)

ప్రయోగించుచున్నాడు మోహము పొంగి పొరలుచున్నది. ఔరా ప్రేమమహత్త్వ మెంత చెడ్డది.

ఉ. కాంచితి మొన్న రేయి సతి కాంతుని జెంతను మీదనుండు నా
వాంఛిత మెట్టులైన పదుపాయము గాంచగనైతి వేదని
ద్వాంస సతీలలామ కనుదైర్యవిధేయుతి మా లతాంగి గా
కాంచనభాగ్యమేల వెస కామిని పొందిట గాంచకుండినన్.

అహోరాత్రములా మోహనాంగి కతననిద్ర యాహారవాంఛ నొలంగినది అల్లదే ముద్దుగుమ్మ సౌధపర్యంతప్రకాశమై గన్పడు చున్నది.

ఉ. ప్రక్కనగల్గు సౌధమున లాలిక మేలిమి నిదురింపగా
గ్రక్కున నిదురెట్లు కలకాలము నేనిటు వంతగుందినన్
చిక్కముదోపదాయె సతి నేస్తము నబ్బునటంచు దేది నా
దిక్కును జూచువారు వెసదెచ్చి లతాంగిని నిచ్చువారలున్.

సర్వేశ్వరా! ఆర్తశరణ్యా! మోహపాశబంధితుడనైన నన్ను గాపాడవా అట్టి సౌభాగ్యమును లభింపజేయవా? అనాకత మిట్టిదుఃసముద్రమున తపించుచున్న యీ దాసుని దామోదరుని దరిజేర్పవా ఇకనాయీ ప్రయత్నము నిష్ప్రయోజనమేనా. అట్లయిన నాకీజన్మ మేల? నీ భక్తి యేల? మిత్రులేల? మనోనిశ్చయమున ప్రేమించిన సుకుమారిని, సాంగత్యము నాకిక దూరమయ్యెనా? ఏమిది నా కనులతో మీనాక్షి నా ప్రేమధనము మెలగినటున్నదే. కాంతా! వచ్చితివా? ఇంకనుఁ దగ్గునా? ఆలస్యమయ్యెనని ధైర్యము జూపట్టుచున్నావా? ఎవరా బాలుడు రయమున బరుగిడుచున్నాడు. పాపము నతనిని దొంగ లేమియునా వెంటాడుచున్నారా బాలకా! భయంబువలదు. తిన్నగా నా చెంత జేరుము. ఎట్టిక్రూరాత్ములనయిన సంహరించు నిదిగో పిస్టలు.

సీ. సకలసనాఢ్య విస్తారయశోయిల
ధారులనింట నుద్భవముగాంచి
సౌజన్య సౌశీల్య సాధుచిత్తానంద
ములొప్పెట్టని కోటమై యలరి
ప్రేమధారలుబ్రాక విమలమాధభక్తితో
నాధుసంసేవచే మోదమంది
రాకేందుబింబ విభ్రాజితకీర్తిచే
నలరారుసంతేజమందినావు

గీ. సకలకాంత విభూషమో యువిదనీకు
నన్యవిధముల సుంతేని నాశగలదె
నార్తరక్షణమున యండగల్గ
బాలనీకేల యీలీల జాలిలేదె

లలనా! సకలయు కార్యములు ఫలించుచుండ నీకేల యీదీనతనము? సకలైశ్వర్యసంధ కళలు నీదివ్యహింతు లేకదా? అనపమాన పాండిత్యము వహించిన నీవాంఛలు నిదర్శనము లేకదా? వనితా నీకట్టి సంశయప మొదవుటకు కారణము గ్రహింపకున్న స్మరణకు రాకున్న దేమి మన దాంపత్యమిత కాలము కలహమెరుంగకుండి ఇప్పుడిట్లు సంప్రాప్తించెను.

మీనాక్షీ:—(తనలో) అకటా! ఇప్పుడితనికి నేనేమి ప్రత్యుత్తరమిత్తును. అసత్యమాడ వలసివచ్చెనే. ప్రత్యుత్తరమియ్యకుందునేని నాప్రాణము లిక దక్కకున్నట్లున్నవి.

గీ. అగ్నిదహించు వనముచందముననాదు
పతిపలుకు సూదిములుకులై బాగ గ్రొల్పె
నామనోవేదనము నేనేమనందు
పతికినేరీతి నుత్తరం బిత్తునేను.

కాలనిర్ణయ మొనరించి కాంచినారు
ము_క్తిపదాబ్ధిన ధన్యతలో పువ్వుబోణి

వనితా ! మన మిల్లింతకాల మీమాయా సంసారమున తపింప గలము విష్ణుసేవామృత మే ప్రధానమయిన కల్పవృక్షము. అట్టి సంసేవనమున ధన్యత నొందవలసిన దేకాని, తదితర మార్గములన్నియు, నిష్ప్రయోజనములు. ధనమనియు, పుత్రులనియు, బంధు వాత్సల్యమనియు, ఇవన్నియు నిష్ప్రయోజనమైన వాంఛలు. సజీవులై ప్రాణమున్నంతకాల మవి ప్రేమానందములే కాని, మృత్యువయిన వెంటనే యవి దూర భ్రాంతులగును

గీ. ధనధనేతర పుత్రుల తలచుటెల్ల
మృత్యువెంటబడిన నవి మిగులుగాదె
ప్రాణములు గోలుపోవుచో దేవు నుంచు
భజనసల్పిన ఫలమును బడయగలరె

సుశీ :—నాథా! తమ హితోపదేశ మది యంగీకృతమయ్యెను. కావున మన మా సర్వేశ్వరుని ఏకచిత్తమున ధ్యానింపవలయును. సర్వదా మన మిట్టి సంసార తాపత్రయపాశము చే నశింపనేల ! మన యుద్యమ మిక కొనసాగింపవలయును.

పోస్టుమ్యాన్ :—(ప్రవేశించి) వందనములు, ఇదిగో మీ లెటర్సు (అని ఇచ్చిపోవును.)

జయం :—(అన్ని జాబుల జూచి) సుశీలా! బొంబాయినుండి జాబు వచ్చెను కాని, అందులో ప్రసాదరావు సంతకమున్నది. ఆతడెవరో మనకు తెలియదు.

సుశీ :—జాబును ప్రశాంతముగా జదువుడు.

జయం :—(చదువును)

ప్రాణుల మాయోపాయమునబట్టి ఖండించి, జీవించు బోయులకైనా దాక్షిణ్యము వానిని సంహరించు వేళ గల్గునే కాని, మీకట్టి దాక్షిణ్యము కుమార్తెపై లేదుగదా! మిమ్ము నేను తలిదండ్రు లనేదుకు, కుమార్తెను మీకట్టి నగౌరవముజూప ప్రయత్నించుచుండ, యీనిర్భాగ్యురాలికి ప్రాణంబులపైనాశయేందుకు? మనోవిరక్తియైన కళ్యాణమేందుకు? కుమార్తెయని కాసంతైనా ప్రేమజూపని మీజన్మమిక కాల్చనా మీధనధనేతరములెల్ల మిమ్ము దహింపకమానునా? ఓ పౌరులారా! సకలదుర్జన శిక్షావిచక్షణ దక్షులారా! మతప్రాణప్రియులారా! ఇట్టి యసమ్మతమైన వివాహము నెరవేర్ప మీకుధర్మమా? ఈసుకుమారి వికిరాతున కప్పగింప. మీకు శ్రేయస్కరమా? అల్పులైన నాదీయ జననీజనకులు దురభిప్రాయముల గొనసాగింప మీరూరకుండియూ? ఇట్టియనుచితకార్య మవలంబింప మన భారతమాతకు నిష్కళంకమే కదా! ఓ యష్టదిక్పాలకులారా! మదీయ ప్రాణేశ్వరుని మీరైన నా స్థలమునకు దోడ్కొనిరారా ఓసూర్యచంద్రములారా! న్యాయాన్యాయముల పరిశీలించి మీరైనా నాకు సహాయము నొనర్పరా? ఓ కృష్ణా! దుష్టవంశదహరా! ఆపత్కాలమున నన్ను గాపాడవా! వీరలు నాపాలి యమదూతలై బాధించుచుండ నూరకవీక్షింప మీకు ధర్మమా? న్యాయాన్యాయము లవలంబించి శిక్షింప మీకు సామర్థ్యము లేదా? మున్నెన్నియో ప్రాణులరక్షించితివని యార్యోక్తులు జెప్పుచుండ వాటిని నమ్ముట కాధారమేమైనగలదా? అకటా! ఎంతప్రార్థించినను సుంతైన సహాయము లభింపదాయెగదా? మితిమీరిన యురవుచే నాకంఠము గద్గదస్వరము చందమాయెనే! హా దామోదరా! మదీయ ప్రాణప్రియా! ఇట్టి యాపత్కాలమున నన్ను రక్షింపరావా? నీయధరామృతమును గ్రోలనివ్వవా, ఇక నీప్రియాంగనకు ప్రాణములు పోయినపిమ్మట నీవేమి సుఖింపగలవు? నీవు నన్ను వివాహమాడెదనని తెలియజేసి, తుదకు మోసగించుట

లలిత : నీ వాడంటేయు భయమందపని లేదు. నిర్భీతివహించి అదిగో కారునందు గూర్చుండుము. నీ కెవ్వ రాటంక మొనర్తురో పీడించి తును. ఇక నాలసింపకుము.

లలి :—మనోహరా ! ధన్యురాలను. తను యిష్టానుకూలముగ న కారునందు ప్రవేశింతును, (అని పోయి కారునందు కూర్చుండును)

సు :—దుర్మతీ ! ఎందుపోగలవు యీ తుచ్ఛుడు చెప్పినంత నే ధైర్యముగల్గెనా, మీ శౌర్యసాహసముల వీక్షించెదము.

(అని వెంబడింపబోవుదురు.)

దా :—తుచ్ఛులారా ! హెచ్చుగ మాటలాడి యిచ్ఛవచ్చిన ట్లాచరింప మీ ప్రాణములిక దక్కవు. ఇదిగో మీ ప్రాణములు గాపాడుకొనుడు. (అని పిస్తలు పైకెత్తును.)

అందరు :—హా దైవమా ! రక్షింపుము. రక్షింపుము,

(దామోదరుడు కారునందు బ్రవేశించి నిర్భీతిగా వెడలిపోవును.)

పుష్ప :—దుర్మతీ ! జననీజనకులయెడ నిర్దయవహించి కిరాతుని వెంట బోవుచున్నావా ?

సీ. నవమాసకాలంబు యువిదరో మస్త్యుద
రాన ధరింపంగ ప్రతిఫలంబు
పుట్టినంతన సతియుతాస్నేహ మిలితముగా
పరగ ప్రేమింపంగ ప్రతిఫలంబు
విద్యయందలి కీర్తి వెలయునంచని నిన్ను
పఠన చేయింపంగ ప్రతిఫలంబు
యెట్టివేళలయందు నేమిగావలెనన్న
భ్రాంతిచేనర్పింప ప్రతిఫలంబు

